కామెడీ కథ

ఎం.మాధవీ కృష్ణ

# గుండె తడి

సాయంత్రం ఆరు గంటలు కావటంతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ సందర్శకులతో కిటకిటలాడుతోంది. హుస్సేన్ సాగర్‌లోని బుద్ధుడు ప్రేమజంటల్లోని ప్రేమతత్వాన్ని బేరీజు వేస్తున్నట్లు నిశ్చలంగా నిలబడి ఉన్నాడు.

అక్కడక్కడా బెంచీల మీద కూర్చున్న ప్రేమపక్షుల్ని చూస్తూ నిట్టూరుస్తూ.. వేడి పల్లీలు ఒలుచుకు తినసాగాడు ప్రసాద్. నోట్లో వేడి లోపలకి దిగుతున్నంత బాధగా గుండెంతా వెచ్చబడుతోంది. పద్మాలక్ష్మిని కలిసి రెండు వారాలైంది. ఆ సంఘటన జరక్కపోయుంటే.. తనూ ఎంచక్కా జంటగా వచ్చి దర్జాగా పద్మాలక్ష్మి భుజం మీద చెయ్యి వేస్కొని నిలువెత్తు బుద్ధుడికి దీటుగా పోజులిచ్చేవాడు.

"హు..." నిట్టూర్పు వెలువడింది.

"సార్.. పల్లీలు" చేతిలో పొట్లం ఐపోవటంతో అమ్మేవాడు పన్నెండో పొట్లం అందించాడు.

"నీదెంత మంచి హృదయంరా.. అటూ, ఇటూ పోయి అమ్ముకోకుండా.. నన్నే కనిపెట్టుకుని.." గొంతులో దుఃఖం అడ్డుపడుతుంటే మరో రెండ్రూపాయలు ఎక్కువిచ్చాడు.

'హృదయం'.. హృదయం అనే మాట తల్చుకుంటుంటే పద్మాలక్ష్మి తిట్టిన తిట్లు గుర్తుకు రాసాగాయి. ఎన్నెన్ని మాటలంది? అవి తిట్లా? తూటాలా?

నూట పదహారో పల్లీ ఒలిచి తినక తప్పదన్నట్లు అతిభారంగా నోట్లో వేస్కున్నాడు.

ప్రసాద్ మనసు గతంలోకి దూసుకెళ్లింది.

* * *

రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లోని ఐ.టి. కంపెనీలో నలభై వేల జీతం మీద చేరాడు ప్రసాద్. అతను చేరిన సంవత్సరానికే తనూ మరో కంపెనీలో పాతిక వేల జీతంతో జాయినయ్యింది మరదలు పద్మాలక్ష్మి. పెద్దవాళ్లు ఇద్దరికీ పెళ్లి నిశ్చయించారు.

పాతికేళ్లు లేకుండానే నెల తిరిగేటప్పటికి చేతుల్లో పడుతున్న పెద్ద జీతాలు, ఉరుకులు పరుగులతో మిలమిలలాడుతున్న సిటీ సోయగాలు.. ఇక్కడి జనజీవితాల్లోని ఫ్రీడం.. ఇద్దర్నీ ఓ చోట నిలబడనీయలేదు. ఓ ఏడాది పాటు ప్రతి ఆదివారం హైదరాబాద్‌లో ఉన్న పార్కులు, సినిమాహాళ్లు.. పిజ్జా కార్నర్‌లు ఎడాపెడా తిరుగుతూ గాఢంగా ప్రేమించుకోవాలని ఒప్పందాలు చేసుకున్నారు.

ఇప్పుడిప్పుడే పెళ్లొద్దంటూ పెద్దలకు ఏకగ్రీవంగా ఫోన్లు చేసుకున్నారు. 'పోయేదేముందిలే' అనుకున్నారు వాళ్లు.

చిన్నప్పట్నుంచీ ప్రసాద్‌కు తిండి యావ ఎక్కువ. ఏ పదార్థమైనా సరే, దాన్ని గౌరవిస్తూ ఇష్టంగా, అత్యంత ప్రీతిపాత్రంగా తినటం అతని అలవాటు. చిన్నతనంలో అమ్మ చేసి పెట్టిన అరిశెలు, సున్నుండలు.. చక్కిలాలు దాచుకుని ఆరారగా తినేవాడు. ఇష్టంగా తింటాడని వాళ్లమ్మ మరిన్ని రకాలు చేసిపెట్టేది.

హైదరాబాద్‌కొచ్చాక పిజ్జాలు, బర్గర్‌లు... బోల్డన్ని ఫ్లేవర్‌లతో ఐస్‌క్రీమ్స్.. ప్రసాద్‌ని ఊరించటం.. అతను వాటిని లాగించటం చేస్తున్నాడు.

ఆదివారం పూట సరదాగా పద్మాలక్ష్మిని ప్రేమించుకుంటూ మల్టీప్లెక్స్ దగ్గర మసాలాతో ఉడకబెట్టిన స్వీట్‌కార్న్ తినే బిజీలో ఉన్నాడు అతను. కొద్ది దూరంలో ఓ బిచ్చగాడు, వాడి పక్కనే ఓ చిన్న కుర్రాడు యాచిస్తూ నిలబడ్డారు. వేడివేడి స్వీట్‌కార్న్ తినే తాదాత్మ్యతలో మునిగి తేలుతున్న ప్రసాద్ ఏదో లోకంలో ఉన్నాడు. బిచ్చగాళ్లను చూసినా, దీనావస్థలో ఉన్న వాళ్లను చూసినా పద్మాలక్ష్మి హృదయం కరిగి నీరవుతుంది. ప్రసాద్‌ని రెండుమార్లు భుజం మీద గట్టిగా గోకినా పలకలేదు. లాభం లేదనుకుని హేండ్‌బ్యాగ్‌లోంచి ఓ యాభై నోటు తీసి బిచ్చగాడికిచ్చింది.

"నీకసలు మానవత్వం లేదు బావా.. హృదయం లేదు. వాడు తిండి తినక మూడు రోజులైందట. నీకేమో స్వీట్‌కార్న్లు కావాల్సొచ్చాయి" బెగ్గర్‌ని పట్టించుకోనందుకు కోపంతో విసవిసలాడుతూ అలిగి తన హాస్టల్‌కెళ్లిపోయింది.

'వాడు తినకపోతే తానా బాధ్యుడు? వాడికీ తనకీ ఏంటి సంబంధం?' మళ్లీ ఆదివారం వచ్చేదాకా ఆలోచించినా ప్రసాద్ బుర్రకి తట్టలేదు.

ఊళ్లో ఉన్నప్పుడు రోడ్డుమీద తోపుడుబండిలో బజ్జీలు, బోండాలు నిలబడి తినటం ప్రసాద్‌కి అలవాటు. సిటీకొచ్చాక అలాంటి బండిలోనే పానీపూరి, భేల్‌పూరి తినటంతో తను ఎంతో ఎత్తుకు ఎదిగిపోయినట్లనిపిస్తుంది అతనికి. ఆ సంబరంలో ఉన్నప్పుడే "బావా.. వీడ్ని చూడు" చిన్న కుర్రాడ్ని చూపించింది మరదలు. వాడి చేతిలో ఊదిబత్తీల ప్యాకెట్స్.

"తీస్కోండి మేడమ్" ఉత్సాహంగా అన్నాడు వాడు.

"మనకెందుకు?" పానీపూరిలోని పానీ నోటిలోపలికి పీలుస్తూ అన్నాడు ప్రసాద్.

"సారీ.. మీరొక ప్యాకెట్ కొంటే నాకొక రూపాయి కమిషన్. నా పుస్తకాల ఖర్చుకి వస్తాయి సారీ" వాడి గొంతులో రిక్వెస్ట్.

అంత చిన్న వయసులో కష్టం చేసి చదువుకుంటున్న వాడ్ని చూసి పద్మాలక్ష్మి మురిసిపోయింది.

"తీస్కో బావా" అతని భుజం గోకటం స్టార్ట్ చేసింది.

"సరే.. రెండివ్వు" డబ్బులు తీసిచ్చాడు.

కుర్రాడు సంతోషంగా సలాం కొట్టి వెళ్లిపోయాడు. కానీ పద్మాలక్ష్మికి కోపం వచ్చింది.

"ప్యాకెట్‌కి రూపాయి కమిషన్ అని చెప్పాడు కదా. ఇంకో నాలుగు తీస్కుంటే నీ సొమ్మేం


పోయింది? వాడ్ని చూస్తే ఎటువంటి వాళ్లకైనా జాలి పుడుతుందే. నీ మనసు స్పందించదు. నీ గుండెకి తడి లేదు" తెల్లబోయి చూస్తున్న అతను తేరుకునే లోగా వెళ్లిపోయింది.

ఆదివారాలు గాఢంగా ప్రేమించుకోవటం కన్నా పద్మాలక్ష్మితో ఘాటుగా తిట్టించుకోవటం ప్రసాద్‌కి అలవాటైంది. వెజ్ మంచూరియాలాగా నోరూరించే మరదల్ని ఏమీ అనలేకపోతున్నాడు ప్రసాద్.

కొత్తగా రిలీజైన సినిమాకు అతికష్టం మీద షర్ట్ నలిపించుకుని జుట్టు చెరిపించుకొని రెండు టిక్కెట్లు సాధించాడు. ఐస్‌క్రీమ్స్ కొనుక్కుని థియేటర్ ముందు వెయిట్ చేస్తున్న మరదలి దగ్గరికి ఉత్సాహంగా వచ్చాడు.

రోడ్డు మీద ధబీమని చప్పుడు. ఓ బైకు, ఓ సైకిలు డేషిచ్చుకున్నాయి. క్షణాల్లో చుట్టూ జనం పోగయ్యారు. పద్మాలక్ష్మి మొహంలో తన ఆప్తులకే ప్రమాదం జరిగిందన్న భావన. ఇవన్నీ మామూలే అన్నట్లు "ఇందా.. కరిగిపోతుంది తిను" తనో ఐస్‌క్రీమ్ చప్పరిస్తూ రెండోది ఆమెకివ్వబోయాడు.

కళ్లముందు దుర్ఘటన జరిగినా పట్టించుకోకుండా ఐస్‌క్రీమ్ తింటున్న అతన్ని ఈసడింపుగా చూసింది. నానా దుర్భాషలాడింది.



"నువ్వు రాయివి..రప్పవి.. రోకలివి.. గుండ్రాయివి.. బండ్రాయివి" రాయిని గుర్తు చేసే పదాలన్నీ ఏకరవు పెట్టింది.

"బండోడివి.. మొండోడివి.. మొద్దురాచిప్పవి.." చిన్నప్పుడు నేర్చుకున్న తిట్లన్నీ వరసపెట్టింది. "నీకసలు హృదయమే లేదు. ఉన్నా దానిలో వాటర్ కంటెంట్ లేక పాషాణంలా మారిపోయావు. తడిలేని హృదయం. చెమ్మగిల్లని కళ్లు.. శుద్ధ వేస్ట్" వీరలెవెల్లో లెక్చరిచ్చింది.

చివరాఖరికి బలమైన మాట.. "మీ మగజాతే అంత. మీకు హృదయాల్లేవు" అనేసింది. యాక్సిడెంట్ అయినవాళ్లు లేచి బండ్లు దులుపుకుని ఒళ్లు దులుపుకుని ఇళ్లకెళ్లిపోయారు. పద్మాలక్ష్మి తిట్లకి ప్రసాద్ తల హెల్మెట్ లేక దెబ్బతగిలినట్లు వాచిపోయింది.

పద్మాలక్ష్మి ఎప్పుడూ అంతే. ఎదురుగా ఒకటుంటే మరేదో ఆశిస్తుంది.

అప్పట్నుంచి టాంక్‌బండ్ బెంచిమీద ఒంటరిగా మిగిలిపోయాడు ప్రసాద్.

* * *

"సార్..పల్లీలు" పంతొమ్మిదో పొట్లం అందించాడు పల్లీలవాడు. ఎప్పటిలాగా బేసిన్‌లో ఉన్నవన్నీ ప్రసాద్ ఇంకా ఖాళీ చేయకపోవటంతో మనసులోనే బాధపడుతున్నాడు వాడు.

వీడు తనకు పంతొమ్మిదో పొట్లం కట్టిస్తుంటేనే.. వీడి అభిమానానికి తన కళ్లు చెమ్మగిల్లుతున్నాయే.. రెండు వారాలుగా పద్మాలక్ష్మిని కలవనందుకు గుండెల్లో మూకుడు పెట్టి చక్కిలాలు వేయించినంత వేడిగా ఉండే అటువంటి తనకు హృదయం లేదా? కన్నీళ్లు లేవా..? పైగా 'మగజాతి' అంటూ జాతి వివక్షత చేసి మాట్లాడుతుందా? ఎలాగైనా తనకి కన్నీళ్లు.. గుండె తడి ఉన్నాయని నిరూపించాలి. ఇది తనొక్కడి సమస్య కాదు. జాతి సమస్య.. దేశ సమస్య. ప్రపంచ సమస్య. ప్రపంచంలో ఉన్న మగవాళ్ల 'జాతి' సమస్య. స్థిర నిశ్చయానికొచ్చాడు.

* * *

మూడు వారాలైనా ప్రసాద్ ఫోన్ చేయకపోయేటప్పటికి కొద్దిగా పంతం తగ్గించుకుని డైరెక్టుగా అతని ఫ్లాట్‌కొచ్చేసింది పద్మాలక్ష్మి.

డోర్స్ తెరిచే ఉన్నాయి. మనిషి జాడలేదు. లోపల బాత్రూంలో నీళ్లచప్పుడు వస్తోంది. సోఫాలో కూర్చోబోతూ యథాలాపంగా టీపాయ్ వైపు చూసింది.

ఏదో పెద్దఎత్తున వెరిఫికేషన్ జరిగినట్లు చాలా నోట్సులు రాసి ఉన్నాయి. పక్కనే బోల్డన్ని ప్రింటింగ్ పాంప్లెట్లు. ఆత్రంగా ఒకటి చేతిలోకి తీస్కుని చదవసాగింది.

పేపరు నిండుగా, పెద్దగా ఉన్నాయి అక్షరాలు.

"మిత్రులారా.. సన్నిహితులారా.. కలిసి ఏడుద్దాం రండి.. కన్నీళ్లు అమ్మాయిలకే అన్న భావనను నేటితో చెరిపివేద్దాం. మగాడివి.. ఏడవటానికి సిగ్గులేదూ అనే మాటలను కొట్టివేద్దాం. మీసం మెలిపెట్టిడమే కాదు మనకూ మనసుందని నిరూపిద్దాం. ఒత్తిడిని ఎదుర్కోవటానికి కన్నీరు కూడా ఒక మందేనని, ఆధునిక జీవనశైలిలో ఒదిగేందుకు అబ్బాయిలు సున్నితమైన లక్షణాలు అలవరుచుకోవాలని నిపుణులు కూడా సెలవిస్తున్నారు. భావోద్వేగాలను అణుచుకుంటే అవి కోపం, చిరాకు.. ఒక్కోసారి నేరాల వంటి ప్రమాదాలుగా కూడా మారవచ్చు. పైపెచ్చు సున్నితమైన కుర్రాళ్లని అమ్మాయిలు కూడా ఇష్టపడుతున్నారని ఓ సర్వేలో తేలింది. ఇక ఆలస్యమెందుకు? మనసులు కరిగిద్దాం. గుండె తడి చేసుకుందాం. రెండు కన్నీటి చుక్కలు రాలుద్దాం రండి"


పాంప్లెట్ చదివేసరికి పద్మాలక్ష్మి బుర్ర గిర్రున తిరగసాగింది. ఏమిటిదంతా? తలెత్తి బ్లాంక్‌గా గోడ వైపు చూసింది.


అక్కడ ఓ తెల్లని చార్ట్ అంటించి ఉంది. దాని మీద ఎర్రని స్కెచ్‌తో పెద్ద పెద్ద అక్షరాలు...

"కన్నీరు పెట్టటం ఓ సహజ ప్రక్రియ. అబ్బాయిలు కన్నీళ్లను బంధించటమే అధిక ఒత్తిడికి కారణం. శరీరంలో ఉండే మాంగనీస్ ఒత్తిడిని పెంచుతుంది. కన్నీళ్ల ద్వారా దాని పరిమాణాన్ని తగ్గించొచ్చు. ఉద్వేగం కారణంగా వచ్చే కన్నీటిలో ప్రొలాక్టివ్ హార్మోన్..."

బుర్ర వేడెక్కిపోవటంతో చదవలేక ప్రసాద్‌తో మాట్లాడకుండానే హాస్టల్‌కొచ్చిపడింది.

"రెండ్రోజులుగా ఆఫీసుక్కూడా రావటం లేద




న్నారు. ఇంట్లో కూర్చుని పెద్ద పరిశోధనే చేస్తున్న ట్లున్నాడు బావ" అనుకుంది. తల్లి, మావయ్య ఫోన్ చేశారు.

"ఏమ్మా! ఫోన్లు చేయటం లేదేంటి? వచ్చే మాఘ మాసంలో పెళ్లనుకున్నాం కదా.. ఆ వెధవకి ఫోన్ చేస్తే ఏదో కన్నీళ్ల మీద రీసెర్చ్ చేస్తున్నాట్ట. సున్నిత హృదయమంట. స్పందించే మనసంట. వాడి తల

"అర్జెంటుగా బయల్దేరి మా ఫ్లాట్‌కి రా.. మగజా తిని ఈసడించావ్ కదా. మాకూ స్పందించే హృదయం ఉందని చూద్దూగాని. మా గుండె తడి ఎంతో నీ కళ్లతో కొలుద్దూగాని" రెండే వాక్యాలతో కట్ చేశాడు.


పద్మాలక్ష్మి వెళ్లేటప్పటికి హాలంతా ఇరవై మంది కుర్రాళ్లతో క్రిక్కిరిసి ఉంది. అందరి చూపులూ ఎదు రుగా ఉన్న ప్లాస్మా టీవీపై అతికించి ఉన్నాయి. ఓ పక్క జేబురుమాళ్లు గుట్టగా పోసి ఉన్నాయి. డిమ్‌లై ట్స్‌తో లోపల మసగ్గా ఉంది. లోపలికి వెళ్లటానికి జంకి వాకిట్లోనే నిలబడింది. వాళ్లల్లో ప్రసాద్ ఎక్కడో కనిపెట్టటం కష్టంగా ఉంది.

వాళ్లు అంత కాన్సన్‌ట్రేట్ చేసి చూస్తున్నదేమిటా అని తనూ టీవీవైపు చూసింది. ఏదో హిందీ సినిమా... చివరాఖరి సీను. హృదయాలను తడిపి పిండేసే సీను.

అక్షరాలు తారుమారుగా కన్పించే 'డిస్‌లెక్సియా' అనే వ్యాధితో బాధపడే కుర్రాడు.. మూడో తరగతి రెండోసారి చదువుతూ ఎందుకూ పనికిరాడనుకున్న కుర్రాడు.. వందల మంది పాల్గొన్న డ్రాయింగ్ కాంపి

## హాట్ హాట్ దీపిక!

దీపికా పదుకొనే నటించిన చిత్రాలు రెండే రెండు రిలీజ్ అయ్యాయి ఇప్పటికి. తాజాగా 'మాగ్జిమ్' మేగజైన్ వారు ప్రపంచ వ్యాప్తంగా నిర్వ హించిన వోటింగ్‌లో 100 మంది సెలబ్రిటీస్‌లో 'నంబర్ వన్ హాటెస్ట్ ఇండియన్ సెలబ్రిటీ'గా ఎంపి కైందిట దీపికా పదుకొనే. దీంతో ఆనందంతో తెగ ఉక్కిరిబిక్కిరైపోతోందిట దీపిక. ఆమధ్య ఇలాంటి వోటింగ్‌లో బిపాషా, కత్రినా కైఫ్ కూడా నంబర్ వన్ అనిపించుకున్నారు. ఇప్పుడు దీపిక!



కాయ.. ఏవో ప్రయోగాలు చేసి థీసిస్ రాస్తాడట. అడ్డమైన చెత్తా తింటుంటాడు కదా. పిచ్చి ప్రేలా పనల్లే ఉంది వ్యవహారం. ముందు మీరిద్దరూ బయల్దేరి రండి" తుఫాన్ వేగంతో మాట్లా డాడు ప్రసాద్ తండ్రి.

ఇదంతా తన తిట్ల ప్రభావ మేనా? బావ అంతగా రియాక్ట య్యాడా? ఆమెకి ఎటూ పాలు పోకుండా ఉంది. వారం గడి చింది. హాస్టల్‌లో ఉన్నప్పుడు ప్రసాద్ ఫోన్ చేశాడు. ఇన్నాళ్లకు బావ దగ్గర్నుంచి ఫోన్. ఉత్సా హంగా కాల్ రిసీవ్ చేసుకుంది.

టీషన్‌లో ప్రైజ్ వస్తే.. వాడు దాన్ని అందుకోవటానికి బిక్కుబిక్కు మంటూ స్టేజి మీదకెళ్లి గురువును వాటేసుకునే దృశ్యం తెరపై రాసా గింది.

హాల్లో ఒక్కసారిగా చంటిపిల్లలు గుక్క పెట్టినట్లుగా శబ్దం. కుర్రా ళ్లంతా ఎటువంటి భేషజం లేకుండా కన్నీళ్లు తుడిచేసుకుంటున్నారు. గుట్టలోంచి కర్చీఫ్‌లు సగం తరిగి పోయి కుర్రాళ్ల గుండె తడిని పీల్చు కుంటున్నాయి. ఓ వైపు కర్చీఫ్‌తో కన్నీళ్లు తుడుచుకుంటూ... మరో చేత్తో పాప్‌కార్న్ నోట్లో వేస్కుంటున్న ప్రసాద్‌ని గుర్తుపట్టింది.

పెళ్లి చేస్తే కానీ పిచ్చి కుదరదు. పిచ్చి తగ్గితే కానీ పెళ్లి కుదరదు అన్న చందాన పిచ్చపిచ్చగా తయారయ్యి కన్నీళ్ల విప్లవం లేపి.. పిచ్చెక్కిస్తున్న ప్రసాద్‌ని రెచ్చగొట్టినందుకు పశ్చా త్తాపపడుతూ తను కూడా గుట్ట లోంచి కర్చీఫ్ ఒకటి తీసి కళ్లొత్తు కుంటూ బయటికి వచ్చింది పద్మా లక్ష్మి.